

మొండివాగులో మైనార్టీ కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభి స్తున్న మంత్రి సబితారెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య

# అన్ని రంగాల్లో ముందున్నాం

- విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి
- రాష్ట్రంలో సకల జనుల పాలన సాగుతున్నది
- చేవెళ్ల మండలంలోని ఊరెళ్లలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు

చేవెళ్ల రూరల్, అక్టోబర్ 6: సకల జనుల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పాలన సాగుతున్నదని.. రాష్ట్రం అన్ని రంగాల్లో ముందున్నదని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి అన్నారు. మండలంలోని ఊరెళ్ల గ్రామంలో శుక్రవారం అం డర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, వైకుంఠధా మం, ఊరెళ్ల అనుబంధ గ్రామమైన మొండివాగులో మైనార్టీ కమ్యూనిటీ హాల్ భవనం తదితర అభివృద్ధి పనులను ఎమ్మెల్యే కాలె యాదయ్యతో కలిసి మంత్రి సబితారెడ్డి ప్రా రంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభ్యున్నతికి కేటాయిస్తున్న కోట్లాది రూపాయల నిధులతో పల్లెల రూపురేఖలే మారిపోయాయని.. గ్రామాల్లో ఏర్పాటు చేసిన పల్లెప్రకృతివనాలు, వైకుంఠధామాలు, సెగ్రిగేషన్ షెడ్లు, నర్సరీలు, క్రీడా ప్రాంగణాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకంతో రాష్ట్రంలోని 23 లక్షల మంది విద్యార్థులకు అల్పాహారం అందజేయడం సీఎం కేసీఆర్ మానవతాదృక్పథానికి నిదర్శనమని కొనియాడారు. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఒకటి నుంచి పదోతరగతి చదివే విద్యార్థులందరికీ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణే అని పేర్కొన్నారు. మొండివాగు గ్రామంలో కొన్నేండ్లుగా పెండింగ్‌లో ఉన్న పనులను ఎమ్మెల్యే కాలె యాదయ్యతో కలిసి పూర్తి చేయడం సంతోషంగా ఉందన్నారు. సీఎం కేసీఆర్ నిరంతరం సకల జనుల సంక్షేమం కోసం ఆలోచిస్తుంటారని పేర్కొన్నారు. మిషన్ భగీరథ పథకంతో ఇంటింటికీ శుద్ధి చేసిన తాగునీరు సరఫరా అవుతున్నదన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబాక్ పథకాలతో ఆడబిడ్డలకు అండగా నిలిచారని.. అంతేకాకుండా పంటల సాగు కోసం అన్నదాతలు అప్పుల పాలు కావొద్దనే సదుద్దేశంతో పెట్టుబడి సాయాన్ని అందిస్తున్నారని గుర్తు చేశారు, అన్నదాత మృతి చెందితే రైతుబీమా కింద బాధిత కుటుంబానికి రూ.ఐదు లక్షలు అందిస్తూ ఆదుకుంటున్నార న్నారు. సీఎం కేసీఆర్ హయాంలో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలందరూ బీఆ ర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. ముచ్చటగా మూడోసారి యాదయ్యను గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలన్నారు. కార్యక్రమం లో ఎంపీపీ విజయలక్ష్మి, జడ్పీటీసీ మాలతి, వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, ఊరెళ్ల సర్పంచ్ జహంగీర్, వైస్ చైర్మన్ నర్సింహులు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్, సర్పంచ్‌లు మోహన్‌రెడ్డి, వెంకటేశంగుప్తా, లావణ్యాశంకర్, భీమయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రమణారెడ్డి, కృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అబ్దుల్ ఘని, గ్రామస్తులు పాల్గొన్నారు.

### సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రాభివృద్ధి

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుపొంది సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ విజయం సాధిస్తారు. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ లేని పథకాలు ఇక్కడ అమలవుతున్నాయి. ఇంటింటికీ అందుతున్న పథకాలతో ప్రజల సంతోషంగా ఉన్నారు. సీఎం కేసీఆర్ ప్రజల మనిషి.. ఆయనతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం. బీజేపీ, కాం గ్రెస్ పార్టీల మోసపూరిత హామీలను ప్రజలు నమ్మొద్దు. పని చేసే ప్రభుత్వాన్ని మరోసారి దీవించాలి. **- కాలె యాదయ్య, ఎమ్మెల్యే**

# దేశానికే ఆదర్శం తెలంగాణ పథకాలు



జినుగుర్తి గేటు సమీపంలో ఇండస్ట్రియల్ పార్కుకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

- కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు ఆరిపోయే దీపాలు
- రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, గనులు, భూగర్భ వనరుల శాఖల మంత్రి డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి
- రూ.221 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

తాండూరు, అక్టోబర్ 6 : సంక్షేమ పథకాల అమల్లో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు, గనులు, భూగర్భ వనరుల శాఖల మంత్రి డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన తాండూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి రూ.221 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశా రు. 221 ఎకరాల్లో రూ. 21.30 కోట్లతో చేపట్టనున్న ఇండస్ట్రియల్ పార్కు, రూ.74 కోట్లతో తాండూరు-పాత తాండూరు మార్గంలో రైల్వే వంతెన, రూ.16 కోట్లతో వరద నీరు వెళ్లేందుకు కాలువ నిర్మాణం, అంతారం సమీపంలో 12 ఎకరాల్లో రూ. 12.26 కోట్లతో ఆటోనగర్, లారీ పార్కింగ్, రూ.2 కోట్లతో బీసీ భవన్ నిర్మాణం, రూ.2 కోట్లతో హిందూముస్లింల శ్మాశనవాటికలు, రూ.2 కోట్లతో బంజారాభవన్, రూ.50 లక్షలతో క్రిస్టియన్ భవన్, రూ.కోటితో మైనార్టీ భవన్ ఏర్పాటు, రూ.1.50 కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అదనపు గదులు, గిరిజన సంక్షేమ పాఠశాలలో రూ.5 లక్షలతో అదనపు గదుల నిర్మాణంతోపాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అదే విధంగా జినుగుర్తి గేటు సమీపంలో రూ.18 కోట్లతో నిర్మించిన మైనార్టీ గురుకులం, తాండూరులో రూ.30.23 కోట్లతో నిర్మించిన మిషన్ భగీరథ ట్యాం కుతోపాటు పలు నిర్మాణాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ విద్య, వైద్యం, వ్యవసాయం, పారిశ్రామిక రంగాల్లో అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాల అమల్లో తెలంగాణ రాష్ట్రం దేశానికి రోల్‌మాడల్‌గా నిలిచిందన్నారు. గత ఉమ్మ డి ప్రభుత్వాల పాలనలో విద్య, వైద్యం రంగాలపై అంతులేని నిర్లక్ష్యం ఉండటంతో పేద, మధ్యతరగతి వారికి ఉన్నత విద్య, వైద్యం అందని ద్రాక్షగా ఉండేదన్నారు. కానీ.. కేసీఆర్ సీఎం అయిన తర్వాత కొత్త అధ్యాయం మొదలైందన్నారు. ఎవరూ ఊహించని విధంగా విద్య, వైద్యంతోపాటు వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో నవశకం ప్రారంభమైందని కొనియాడారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో ఇంటింటి కీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని.. వాటితో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. అంతేకాకుండా పాలనాసౌలభ్యం కోసం ప్రత్యేక జిల్లాలతోపాటు కొత్త మండలాల ఏర్పాటు.. తండాలను పంచాయతీలుగా మా ర్చడంతో తండాలు కూడా అభివృద్ధి పథంలో ముందున్నాయన్నారు. తొమ్మిదిన్నరేండ్లలో ప్రభుత్వం తాండూరుకు రూ. వేల కోట్ల నిధులను మంజూరు చేసిందన్నారు. తాండూరును రాష్ట్రంలోనే ఆదర్శంగా మార్చేందుకు అవసరమైన నిధులను తీసుకొస్తానని మంత్రి మహేందర్‌రెడ్డి హామీచ్చారు. కాంగ్రెస్ పార్టీ చెబుతున్న 6 గ్యారెంటీలు ఆరిపోయే దీపాలన్నారు. కాంగ్రెస్, బీజేపీలను నమ్మితే సముద్రంలో రాయి కట్టుకొని పడినట్లేనని పేర్కొన్నారు. రాష్ట్రాభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని.. అందువల్ల రా నున్న అసెంబ్లీ ఎన్నికల్లో తాండూరు నుంచి రోహిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులకు ఆయన సూచించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రాజూగౌడ్, తాండూరు మున్సిప ల్ చైర్‌పర్సన్ స్వప్న, వైస్ చైర్‌పర్సన్ దీప, మార్కెట్ కమిటీ చైర్మన్ వీణ, వైస్ చైర్మన్ ఉమాశంకర్, ఎంపీపీ అనితాగౌడ్, వైస్ ఎంపీపీ స్వరూపరెడ్డి, జడ్పీటీసీమంజుల, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### గ్యారెంటీ లేని కాంగ్రెస్‌ను నమ్మొద్దు

అనంతరం తాండూరు ఎమ్మెల్యే పి.రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గతం...ఆ పార్టీ పని ఖతం అంటూ సైటర్లు వేశారు. గ్యారెంటీ లేని కాంగ్రెస్‌ను, మతాల మధ్య చిచ్చుపెట్టే బీజేపీని నమ్మొద్దని ప్రజలకు సూచించారు. సీఎం కేసీఆర్ అందరి సంక్షేమం నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. రాష్ట్రాభివృద్ధి ఆయనతోనే సాధ్యమన్నారు. రానున్న ఎన్నికల్లో విజయం సాధిస్తే ప్రభుత్వం నుంచి కోట్లాది రూపాయల నిధులను తీసుకొచ్చి నియోజకవర్గ రూపురేఖలను మార్చుతానని హామీచ్చారు. మన రాష్ట్రంలో కొనసాగుతున్న పాలనను.. పక్క రాష్ట్రమైన కర్ణాటక పల్లెల్లో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో మనకు కనిపిస్తున్న పరిస్థితులను ప్రజలు ప్రత్యక్షంగా చూసి.. ఆలోచించి రానున్న ఎన్నికల్లో అభివృద్ధి చేసే వారిని గెలిపించాలన్నారు. సీఎం కేసీఆర్ ఇప్పటికే అన్ని వర్గాలకు అండగా ఉన్నారని.. ఇంటింటికీ ప్రభుత్వ పథకాలను అందించి ఆదుకుంటున్నారని పేర్కొన్నారు. సబ్బండ వర్ణాల సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న సీఎం కేసీఆర్ ప్రభుత్వానికి మనమందరం అండగా ఉండి రానున్న ఎన్నికల్లో ఆయన హ్యాట్రిక్ విజయం సాధించేలా కృషి చేయాలన్నారు.

# రైతులకు ఇబ్బందులు కలిగించొద్దు

వికారాబాద్, అక్టోబర్ 6 : రైతులకు ఇబ్బందులు కలిగించకుండా పత్తిని కొనాలని వికారాబాద్ కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పత్తి కొనుగోలుపై సంబంధిత అధికారులు, ట్రేడర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2023-24 సీజన్ పత్తి కొనుగోళ్లు ప్రారంభం కానున్న దృష్ట్యా జిన్నింగ్ మిల్లుల వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. పత్తి కొనుగోళ్లకు రైతుల ఆధార్ ప్రమాణికమని.. అందువల్ల రైతులందరూ తమ బ్యాంకు అకౌంట్ ఖాతాలను ఆధార్‌తో అనుసంధానం చేసుకునేలా వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించాలన్నారు. పత్తి మిల్లుల వద్ద ముందస్తుగా తూకం యంత్రాల పని తీరును పరిశీలించాలని తూనికలు, కొలతల శాఖ అధికారులను ఆదేశించారు. పోలీసు, రవాణా అధికారులు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జిన్నింగ్ మిల్లుల వద్ద ఏర్పాట్లు చేసుకోవాలని, అలాగే పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు వసతులు కల్పించాలన్నారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్‌నారాయణ, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి సారంగపాణి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్, విద్యుత్, రవాణా, పోలీస్, వ్యవసాయ శాఖల అధికారులు, ట్రేడర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వికారాబాద్ కలెక్టర్ నారాయణరెడ్డి

# గ్రామాల అభివృద్ధి.. బంగారు తెలంగాణకు నిదర్శనం

### చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి



చీమలదరిలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి, వికారాబాద్ ఎమ్మెల్యే ఆనంద్

మోమిన్‌పేట, అక్టోబర్ 6 : తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీల అభివృద్ధి బంగారు తెలంగాణకు నిదర్శనమని చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చీమలదరి గ్రామంలో ఎమ్మెల్యే మెతుకు ఆనంద్‌తో కలిసి ఆయన నూతన గ్రామ పంచాయతీ, అంగన్ వాడీ భవనాలను ప్రారంభించి లబ్ధిదారులకు ఇండ్ల పట్టాను పంపిణీ చేశారు. అదేవిధంగా రూ.20 లక్షలతో నిర్మించనున్న హెల్త్ సబ్ సెంటర్, మరో రూ.20 లక్షలతో చేపట్టనున్న పశువైద్యశాల పనులకు శంకుస్థాపన చేశారు. రూ.1.80 కోట్లతో నిర్మించిన సీసీ రోడ్డు, రూ.25 లక్షలతో గడ్డం రంజిత్ రెడ్డి పేరున ఏర్పాటు చేసిన ఉద్యానవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ పాలనలో గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్తున్నాయన్నారు. చీమలదరి గ్రామం సాధించిన ప్రగతికి జాతీయ అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. సీఎం కేసీఆర్ గ్రామాల పురోగతికి ప్రవేశపెట్టిన పథకాలతో గ్రామాలు సుందరంగా మారుతున్నాయన్నారు. ఈ సందర్భంగా చీమలదరి సర్పంచ్ నర్సింహారెడ్డి వారు అభినందించారు. కార్యక్రమంలో మోమిన్‌పేట ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.